తల్లిపాలు అమృతంతో సమానం



హాలియా: ఇబ్రహీంపేటలో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లు



మిర్యాలగూడ టౌన్: తుంగపహాడ్‌లో తల్లిపాల ఆవశ్యకత గురించి వివరిస్తున్న అంగన్‌వాడీలు



కొండమల్లేపల్లి పీహెచ్‌సీలో తల్లిపాల గురించి అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ అధికారులు

పెద్దవూర: తల్లిపాలు శిశువుకు అమృతంతో సమానమని ఐసీడీఎస్ ఏసీడీపీఓ సువర్ణ అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో గర్భిణులు, బాలింతలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి భోజనాలు పెట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. తల్లిపాలతో శిశువుల్లో రోగనిరోధకశక్తి పెరుగుతుందని అన్నారు. ప్రతి సోమవారం గర్భిణులు, బాలింతలకు హెల్త్ చెకప్ చేసి భోజనాలు వడ్డించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బాషిపాక కమలాబాయి, సీహెచ్‌ఓ శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్ స్లీవమ్మ, అంగన్‌వాడీ టీచర్లు వసుంధర, పుష్పమ్మ, ఏఎన్‌ఎం వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

త్రిపురారంలో..

త్రిపురారం: బిడ్డ పుట్టిన గంట నుంచి ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలే తాగించాలని అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ఫరీదా బేగం అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఇంటింటికి తిరిగి బాలింతలకు తల్లిపాల ఆవశ్యకత గురించి వివరించారు. గర్భిణులు, బాలింతలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డకు ముర్రుపాలే శ్రేయస్కరం

మిర్యాలగూడ టౌన్: పుట్టిన బిడ్డకు ముర్రుపాలు పట్టించడం ఎంతో శ్రేయస్కరమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నసీమా బేగం అన్నారు. మిర్యాలగూడ మండలంలోని తుంగపహాడ్ అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీ, వైద్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకత, పౌష్టికాహారం గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం రెహానా, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులున్నారు.

హాలియాలో..

హాలియా: ఐసీడీఎస్ ప్రాజెక్టు అనుముల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలలో భాగంగా బుధవారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని ఇబ్రహీంపేటలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ రమాదేవి మాట్లాడుతూ.. శిశువు పుట్టినప్పటి నుంచి ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్‌ఎంలు, ఆశ వర్కర్లు ఉన్నారు.

నాగార్జునసాగర్‌లో..

నాగార్జునసాగర్: జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మంగళ, శుక్రవారం చెకప్ కోసం ఆస్పత్రులకు వచ్చే గర్భిణులకు అంగన్‌వాడీ కేంద్రాల నుంచి మధ్యాహ్న భోజనం అందించనున్నట్లు అంగన్‌వాడీ సూపర్‌వైజర్ వెంకటాయమ్మ తెలిపారు. బుధవారం స్థానిక కమలానెహ్రూ ఆస్పత్రిలో గర్భిణులకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమానికి బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కర్ణ బ్రహ్మానందరెడ్డి తదితరులు హాజరయ్యారు. అనంతరం ఆయా కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాల గురించి అవగాహన కల్పించారు.

కొండమల్లేపల్లిలో..

కొండమల్లేపల్లి: కొండమల్లేపల్లి పీహెచ్‌సీలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులు, బాలింతలకు బుధవారం తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి ఉషారాణి, సీడీపీఓ సరళ మాట్లాడుతూ.. తల్లిపాలలో రోగనిరోధక శక్తి అధికంగా ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలోని చింతకుంట్ల, పెండ్లిపాకల, గుడితండా, కొండమల్లేపల్లి పాత ఊరులోని 4వ అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచులు మేకల సావిత్రి, అంజలి, సూపర్‌వైజర్ తిప్పర్తి రాధ, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లిలో..

మాడుగులపల్లి: తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మండలంలోని గంధ్రవానిగూడెం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం అంగన్‌వాడీ టీచర్ జానకితో కలిసి ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రజిని గర్భిణులు, బాలింతలకు తల్లిపాల ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. తల్లిపాలు ఇవ్వడం ద్వారా రొమ్ము క్యాన్సర్ రాదని, తల్లికీ, బిడ్డకు మధ్య అనుబంధం పెరుగుతుందని చెప్పారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లిలో..

అడవిదేవులపల్లి: అడవిదేవులపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నాగమణి మాట్లాడుతూ.. తల్లిపాల విశిష్టత గురించి వివరించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం జానకి, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, బాలింతలు ఉన్నారు.

కేసీఆర్ నిర్ణయంతో 'ఆర్టీసీ' కుటుంబాల్లో వెలుగులు



ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌ను సన్మానిస్తున్న ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది

దేవరకొండ: ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది కుటుంబాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెలుగులు నింపారని దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం దేవరకొండ పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన ఆర్టీసీ ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరై మాట్లాడారు. ఆర్టీసీ మరో వందేళ్లు ఉండేలా సీఎం కేసీఆర్ కృషిచేస్తున్నారని అన్నారు. అనంతరం ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో దేవరకొండ డిపో మేనేజర్ రాజ్‌కుమార్, ఎంపీపీలు మాధవరం సునీత, వంగాల ప్రతాప్‌రెడ్డి, నాయకులు కంకణాల వెంకట్‌రెడ్డి తదితరులున్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక..

దేవరకొండ మండలంలోని శేరిపల్లికి చెందిన పలువురు యువకులు బుధవారం ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు టీవీఎన్ రెడ్డి, యాదవచారి, శ్రీను తదితరులున్నారు.

ఎమ్మెల్యేకు వినతి..

హోంగార్డులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతూ బుధవారం దేవరకొండ సబ్ డివిజన్ పరిధిలోని హోంగార్డులు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు హోంగార్డులు మాట్లాడుతూ.. హోంగార్డులకు రెగ్యులర్ ఉద్యోగులతో పాటు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న హోంగార్డులను రెగ్యులర్ చేయాలని, చనిపోయిన హోంగార్డుల కుటుంబానికి రూ.10లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరారు. వినతిపత్రం అందించిన వారిలో ఏడుకొండలు, ముత్యాలు, రమేష్, లక్ష్మణ్, నవీన్, యాదయ్య, ఇద్దయ్య తదితరులున్నారు.

నివాళి అర్పించిన ఎమ్మెల్యే..

చింతపల్లి: మండలంలోని తిరుమలాపురం గ్రామానికి చెందిన పూల లక్ష్మమ్మ మృతి బాధాకరమని ఎమ్మెల్యే రవీంద్రకుమార్ అన్నారు. బుధవారం లక్ష్మమ్మ దశదిన కర్మలో ఎమ్మెల్యే పాల్గొని ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, ఉజ్జిని విద్యాసాగర్‌రావు, గున్‌రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి.. పేదింటి ఆడపడుచులకు వరం



మిర్యాలగూడ: లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే భాస్కర్‌రావు తదితరులు

మిర్యాలగూడ: పేదింటి ఆడపడుచులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకం వరం లాంటిదని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ఏఆర్‌సీ ఫంక్షన్‌హాల్‌లో నియోజకవర్గ వ్యాప్తంగా 283 మంది లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని 300 మందికి బీసీ బంధు పథకం ద్వారా చెక్కులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. గృహలక్ష్మి పథకం ద్వారా నియోజకవర్గంలో 3వేల మంది అర్హులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ చెన్నయ్య, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, డీసీఎంఎస్ వైస్ చైర్మన్ దుర్గంపూడి నారాయణరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, మార్కెట్ కమిటీ చైర్మన్ బైరం బుచ్చయ్య, వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మోసిన్‌అలీ, ఎంపీపీలు నందిని, బాలాజీనాయక్, జెడ్పీటీసీ లలిత, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

వైద్యారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట..

రాష్ట్రంలోని ప్రజల వైద్యారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలో 108, 102 వాహనాలను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. నూతన 108 వాహనాన్ని మాడుగులపల్లి మండలానికి కేటాయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి, ఎంపీపీలు పోకల శ్రీవిద్య, ధనావత్ బాలాజీనాయక్, బీఆర్‌ఎస్ మాడుగులపల్లి మండల అధ్యక్షుడు బాబయ్య, ఎండీ యూసుఫ్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గ్రామాల్లో రోటరీ క్లబ్ సేవలు అవసరం..

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని వాసవీ భవనంలో బుధవారం రోటరీ క్లబ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే భాస్కర్‌రావు హాజరై మాట్లాడారు. రోటరీ క్లబ్ సేవలు గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో కూడా అవసరమని అన్నారు. అనంతరం విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో క్లబ్ డీజీఈ కేశవ చౌదరి, గవర్నర్ శంకర్, డాక్టర్ శరత్‌బాబు, అధ్యక్ష, కార్యదర్శులు సుబ్రహ్మణ్యం, అంతయ్య, క్లబ్ సభ్యులు తదితరులున్నారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే ధ్యేయం



హాలియా: ముస్లిం మైనార్టీలకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే భగత్

హాలియా: హాలియా మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిద్దిదడమే ధ్యేయమని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 2, 12 వార్డుల్లో రూ.20లక్షలతో చేపట్టిన సీసీ రోడ్డు పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డి సహకారంతో హాలియా పట్టణంలో వెజ్, నాన్ వెజ్ మార్కెట్, మినీ స్టేడియం, డిగ్రీ కళాశాల నిర్మాణం జరుగుతుందన్నారు.

ముస్లిం మైనార్టీలకు చెక్కులు అందజేత..

నియోజకవర్గంలోని 11మంది ముస్లిం మైనార్టీ చిరు వ్యాపారులకు మైనార్టీ కార్పొరేషన్ నుంచి రూ.15లక్షల విలువైన చెక్కులను బుధవారం ఎమ్మెల్యే భగత్ తన క్యాంపు కార్యాలయంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ యడవెల్లి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ సలహాదారు వెంపటి శంకరయ్య, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కూరాకుల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు చెరుపల్లి ముత్యాలు, మున్సిపల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి యనమల సత్యం తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేకు హోంగార్డుల వినతి..

హోంగార్డుల సమస్యలను సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో హోంగార్డులు ఎమ్మెల్యే నోముల భగత్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

నివాళి అర్పించిన ఎమ్మెల్యే..

నిడమనూరు: నిడమనూరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మెరుగు రామలింయ్య తల్లి ఎల్లమ్మ అనారోగ్యంతో బుధవారం మృతిచెందింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భగత్ మండలంలోని బంటువారిగూడెం గ్రామానికి చేరుకొని ఎల్లమ్మకు భౌతికకాయానికి నివాళులర్పించారు. అదే విధంగా బీఆర్‌ఎస్ నాయకులు మన్నెం రంజిత్‌యాదవ్, బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు సత్యపాల్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామెర్ల జానయ్య తదితరులు నివాళులర్పించారు.

ఎంఈఓకు వినతి

హాలియా: మన ఊరు–మన బడి కార్యక్రమం కింద వచ్చిన నిధులను సక్రమంగా ఖర్చు చేసి పనులను సకాలంలో పూర్తిచేయాలని దళిత సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు పోలే రవి, నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు లింగాల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం హాలియా పట్టణంలో ఎంఈఓ బాలునాయక్‌కి వినతి పత్రం అందజేశారు. మన ఊరు మన బడి కింద వచ్చిన నిధులను సకాలంలో వినియోగించకపోవడం వల్ల పనులు పూర్తికాక విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారని అన్నారు. అర్హత లేని సిబ్బందితో విద్యాబోధన చేయిస్తున్న ప్రైవేట్ స్కూళ్లలో ఫీజు నియంత్రణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ

దేవరకొండ: పట్టణంలోని ప్రభుత్వ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలతో పాటు మోడల్ స్కూల్ విద్యార్థులకు బుధవారం పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్, బ్యాగులు పంపిణీ చేశారు. గతేడాది నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్‌ఎంఎంఎస్)కు ఎంపికైన విద్యార్థులకు బ్యాగులు, ఈ ఏడాది ఎన్‌ఎంఎస్‌కు సిద్ధమవుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు పల్‌రెడ్డి రాంరెడ్డి, పల్‌రెడ్డి నర్సింహారెడ్డి తెలిపారు.

పెద్దవూర: మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎనిమిదో తరగతి విద్యార్థులకు ఎన్‌ఎంఎంఎస్ పరీక్షకు సంబంధించిన స్టడీ మెటీరియల్‌ను బుధవారం పాల్‌టెక్ సాఫ్ట్‌వేర్ కంపెనీ, పల్‌రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పల్‌రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పల్‌రెడ్డి రాంరెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం శ్రీనివాస్, పల్‌రెడ్డి ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు పల్‌రెడ్డి నర్సింహారెడ్డి, పాల్గొన్నారు.

త్రిపురారంలో..

త్రిపురారం: మండలంలోని పెద్దదేవులపల్లి గ్రామ మండల పరిషత్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు బుధవారం కేసీఆర్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి స్కూల్ బ్యాగులు, స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మయ్య, శ్రీనివాస్, వెంకట్‌రెడ్డి, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా వికాసానికి 'తొలిమెట్టు' దోహదం

- జిల్లా సెక్టోరియల్ అధికారి వంగూరి వీరయ్య



వేములపల్లి: తొలిమెట్టు కార్యక్రమంలో మాట్లాడుతున్న సెక్టోరియల్ అధికారి వీరయ్య



పెద్దవూర: మాట్లాడుతున్న మండల విద్యాధికారి బాలునాయక్

వేములపల్లి: విద్యార్థుల్లో సంపూర్ణ విద్యా వికాసానికి తొలిమెట్టు కార్యక్రమం దోహద పడుతుందని జిల్లా సెక్టోరియల్ అధికారి వంగూరి వీరయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో బుధవారం ఉపాధ్యాయులకు నిర్వహించిన తొలిమెట్టు శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత సంవత్సరం తొలిమెట్టు కార్యక్రమం ప్రారంభించగా తెలుగు, ఆంగ్లం, గణితంపై విద్యార్థులు పట్టు సాధించారని అన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్, మండల నోడల్ అధికారి మంగళ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అరుణ, రిసోర్స్ పర్సన్ నాగయ్య, నగేష్ తదితరులు ఉన్నారు.

మిర్యాలగూడలో..

మిర్యాలగూడ: ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో బుధవారం ఏర్పాటు చేసిన తొలిమెట్టు శిక్షణ కార్యక్రమంలో ఎంఈఓ బాలాజీనాయక్ పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారి వంగూరి వీరయ్య, మండల ఎఫ్‌ఎల్‌ఎన్ నోడల్ అధికారి సాంబశివరావు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, కోల శ్రీనివాస్, తిరుపతి, రిసోర్స్‌పర్సన్లు బాలు, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దవూరలో..

పెద్దవూర: విద్యార్థుల్లో విద్యా సామర్థ్యాలను పెంపొందించాలని మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ఉపాధ్యాయులకు తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ నెల 2,3 తేదీల్లో తెలుగు, 4,5 తేదీల్లో గణితం, 7,8 తేదీల్లో ఇంగ్లిష్ సబ్జెక్టుల్లో బోధన సామర్థ్యాలపై శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు కె. శ్రీనివాస్, జార్జి, సుదర్శన్, హిమవంతరెడ్డి, శేషు, ఆర్పీలు నరేందర్, దేవేందర్, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాడుగులపల్లిలో..

మాడుగులపల్లి: విద్యార్థుల్లో కనీస అభ్యసనా సామర్థ్యాల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ బాలాజీనాయక్ సూచించారు. తొలిమెట్టు కార్యక్రమంపై మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు రెండు రోజులపాటు నిర్వహించనున్న తొలి విడత శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ప్రాథమిక స్థాయిలో బోధనా కృత్యాలు రూపొందించి విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని అన్నారు. ప్రభుత్వం సబ్జెక్టుల వారీగా అందించిన హ్యాండ్‌బుక్స్‌పై అవగాహన కల్పించారు. ప్రతి విద్యార్థిలో మౌలిక, భాషా, గణిత సామర్థ్యాల పెంపునకు తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తోందని గుర్తు చేశారు. మధ్యాహ్న భోజన మెనూలో భాగంగా ప్రతి పాఠశాలలో రాగిజావ తయారీకి రాగి పిండి, బెల్లం సరఫరా చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారి వీరయ్య, మండల నోడల్ అధికారి లక్ష్మణ్‌నాయక్, స్కూల్ కాంప్లెక్స్ హెచ్‌ఎం నరసింహ నాయక్, రమణ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిలో..

చింతపల్లి: మండల కేంద్రంలోని ఆదర్శ మోడల్ పాఠశాలలో తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు కోర్సు డైరెక్టర్ శారదయామిని తెలిపారు. కార్యక్రమంలో సహాయ డైరెక్టర్ శ్రీనివాసులు, డీఆర్పీ శేషు, వాసుదేవరెడ్డి, కృష్ణారెడ్డి, శివరంగాచారి, కిరణ్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గుర్రంపోడు: మండలంలోని కొప్పోలు జెడ్పీహెచ్‌ఎస్‌లో నిర్వహిస్తున్న తొలిమెట్టు మొదటి విడత శిక్షణా కార్యక్రమంలో మండల విద్యాధికారి తరిరాము పాల్గొని మాట్లాడారు. బోధనా పద్ధతుల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఉపాధ్యాయునికి శిక్షణ తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి సీహెచ్. వెంకట్రామ్‌రెడ్డి, కాంప్లెక్స్ హెచ్‌ఎం శ్రీనయాచారి, రిసోర్సుపర్సన్‌లు ఎ. యాదగిరి, పి. యాదగిరి, ఎంఐఎస్ కోర్డినేటర్ ఇటికాల రమేష్, ఉపాధ్యాయులు, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా



మిర్యాలగూడ ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న పంచాయతీ కార్మికులు

మిర్యాలగూడ టౌన్: గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలో చేపట్టిన సమ్మె బుధవారం 28వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు బీఎస్పీ, సీఐటీయూ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం ఆయా సంఘాల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బీఎస్పీ నాయకుడు కుందారపు రమేష్, సీఐటీయూ నాయకుడు మల్లు గౌతమ్‌రెడ్డి, పుట్టల దీనేష్, కోట క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి



పెద్దఅడిశర్లపల్లి: నియామక పత్రం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ తదితరులు

పెద్దఅడిశర్లపల్లి: కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణి నివాసంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా తానేషానాయక్‌ను ఎన్నుకొని నియామక పత్రం అందజేశారు. కార్యక్రమంలో వడ్త్య రమేష్‌నాయక్, కుక్కల గోవర్ధన్‌రెడ్డి, ఎల్లయ్య, నెర్మటి సతీష్‌రెడ్డి, నారాయణ, వెంకటయ్యగౌడ్, కొర్ర రాంసింగ్, సతీష్, అంతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనాలు అమలు చేయాలి

పంచాయతీ కార్మిలకు కనీస వేతనాలు అమలు చేయాలని దేవరకొండ మాజీ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట కార్మికుల చేపట్టిన సమ్మెకు బుధవారం ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్ అలుగుబెల్లి శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుడికి నివాళి..

చింతపల్లి: మండలంలోని నెల్వలపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకుడు లక్ష్మయ్య బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. లక్ష్మయ్య భౌతికకాయానికి దేవరకొండ మాజీ ఎమ్మెల్యే బాలునాయక్ నివాళులర్పించారు. లక్ష్మయ్య మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని అన్నారు. నివాళులర్పి ంచిన వారిలో అంగిరేకుల నాగభూషణం, ఎంపీపీ కొండూరు భవానీపవన్‌కుమార్, నగేశ్, శ్రీను తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

గిరిజన శక్తి అధ్యక్షుడిగా బాలునాయక్

మిర్యాలగూడ: గిరిజన శక్తి దామరచర్ల మండల అధ్యక్ష, కార్యదర్శులుగా దామరచర్ల మండల కేంద్రానికి చెందిన లావూరి బాలునాయక్, లావూరి వినోద్‌నాయక్ ఎన్నికయ్యారు. ఈ మేరకు బుధవారం వారికి హైదరాబాద్‌లో గిరిజన శక్తి రాష్ట్ర అధ్యక్షుడు శరత్‌నాయక్ నియామకపత్రం అందజేశారు.

త్రిపురారం కార్యదర్శిగా రాజేంద్రకుమార్

త్రిపురారం: త్రిపురారం గ్రామపంచాయతీ కార్యదర్శిగా కొడిరెక్క రాజేంద్రకుమార్ బుధవారం సర్పంచ్ అనుముల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు ఇక్కడ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్నవెంకటేశ్వర్లు గుండెపోటుతో మృతిచెందడంతో ఆయన స్థానంలో రాజేంద్రకుమార్ వచ్చారు.

చింతపల్లిలో ఉచిత వైద్య శిబిరం

పెద్దవూర: మండలంలోని చింతపల్లిలో బుధవారం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వంద మందికి పైగా గ్రామస్తులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. అదేవిధంగా యాభై మందికి కంటి పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలను ఉచితంగా అందజేశారు. కంటి ఆపరేషన్ అవసరమైన వారికి ఆస్పత్రికిక రిఫర్ చేశారు. కార్యక్రమంలో కామినేని ఆస్పత్రి వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

గుండెపోటుతో వార్డు సభ్యుడి మృతి

గుర్రంపోడు: మండలంలోని లక్ష్మీదేవిగూడెం గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు దోటి తిరుమల్‌యాదవ్ (33) గుండెపోటుతో బుధవారం మృతిచెందాడు. ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్‌గా పనిచేసే ఆయన ఊపిరితిత్తుల సంబంధిత వ్యాధితో బాధపడుతూ కొంత కాలంగా ఇంటి వద్దనే ఉంటున్నాడు. బుధవారం ఆయనకు గుండెపోటు రావడంతో నల్లగొండకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడికి భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

పాట్నా హైకోర్టు తీర్పు హర్షణీయం

మిర్యాలగూడ టౌన్: బిహార్‌లో కుల గణన చట్టబద్ధమే అంటూ పాట్నా హైకోర్టు పేర్కొనడం హర్షణీయమని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. బిహార్‌లో నితీష్‌కుమార్ ప్రభుత్వం కుల గణన చేపట్టాలని ఆదేశించడం పూర్తిగా సమర్థనీయమని పాట్నా హైకోర్టు తీర్పు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. అక్కడ కుల గణన చేయడాన్ని సవాల్ చేస్తూ ప్రజాప్రయోజన వ్యాజ్యం దాఖలు కాగా తొలుత స్టే విధించిన హైకోర్టు ఇప్పుడు దానిని సమర్థిస్తూ తీర్పు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా జాతీయ స్థాయిలో బీసీ కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు.

జిల్లా కార్యదర్శిగా శ్రీనివాస్

మాడుగులపల్లి: యాదవ విద్యావంతుల వేదిక నల్లగొండ జిల్లా కార్యదర్శిగా మండలంలోని కుక్కడం గ్రామానికి చెందిన ఊరిబండి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలోని యాదవ సంఘం భవనంలో బుధవారం జరిగిన విద్యావంతుల వేదిక జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షుడు చలకాని వెంకట్‌యాదవ్, జిల్లా అధ్యక్షుడు ఈరటి బాలరాజుయాదవ్ చేతులమీదుగా ఆయన నియామకపత్రం అందుకున్నారు.

ఆర్థికసాయం అందజేత

నిడమనూరు: మండలంలోని శాఖాపురం, బంకాపురం, వెనిగండ్ల, రాజన్నగూడెం, నర్సింహులగూడెం, గుంటుకగూడెం, ముప్పారం, ఊట్కూర్, యర్రబెల్లి, జూలకంటివారిగూడెం, సోమోరిగూడెం గ్రామాలకు చెందిన 60మంది నిరుపేదలకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి బుధవారం రూ.5వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో తిరుమలగిరి వైస్ ఎంపీపీ యడవెల్లి దిలీప్‌రెడ్డి, కేశబోయిన జానయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

నిడమనూరు తహసీల్దార్‌గా శ్రీధర్ బాధ్యతల స్వీకరణ



బాధ్యతలు స్వీకరిస్తున్న శ్రీధర్

నిడమనూరు: మండల తహసీల్దార్‌గా ఎం. శ్రీధర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ తహసీల్దార్‌గా ఉన్న ప్రమీలను వికారాబాద్‌కు ప్రభుత్వ మంగళవారం బదిలీ చేయగా.. ఆమె స్థానంలో హైదరాబాద్ నుంచి ఎం. శ్రీధర్ ఇక్కడకు తహసీల్దార్‌గా వచ్చారు.

బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్‌ఐలు



శోభన్‌బాబు, హాలియా ఎస్‌ఐ

హాలియా: హాలియా పోలీస్ స్టేషన్ ఎస్‌ఐగా శోభన్‌బాబు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న క్రాంతికుమార్ నల్లగొండ డీటీసీఎస్‌కు బదిలీ కాగా.. ఆయన స్థానంలో నిడమనూరు పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న శోభన్‌బాబు బదిలీపై హాలియాకు వచ్చారు.

తిరుమలగిరి ఎస్‌ఐగా సురేష్..



సురేష్, ఎస్‌ఐ తిరుమలగిరి

తిరుమలగిరి(నాగార్జునసాగర్): తిరుమలగిరి ఎస్‌ఐగా వి. సురేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన ఎస్‌ఐ బాబు సూర్యాపేటకు బదిలీపై వెళ్లగా.. ఆయన స్థానంలో నాగార్జునసాగర్ విజయపురి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న సురేష్ బదిలీపై వచ్చారు.

విజయపురి టౌన్ ఎస్‌ఐగా సంపత్‌గౌడ్..



సంపత్‌గౌడ్, ఎస్‌ఐ విజయపురి టౌన్

నాగార్జునసాగర్: విజయపురి టౌన్ పోలీస్ స్టేషన్ ఎస్‌ఐగా ఎస్. సంపత్‌గౌడ్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సురేష్ తిరుమలగిరి(సాగర్)కి వెళ్లగా.. ఆయన స్థానంలో నల్లగొండ టూటౌన్ నుంచి సంపత్‌గౌడ్ వచ్చారు.

నిడమనూరు ఎస్‌ఐగా వేణుగోపాల్..



వేణుగోపాల్, ఎస్‌ఐ నిడమనూరు

నిడమనూరు: నిడమనూరు ఎస్‌ఐగా వేణుగోపాల్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శోభన్‌బాబు బదిలీపై హాలియా పోలీస్ స్టేషన్‌కు వెళ్లగా.. ఆయన స్థానంలో నల్లగొండ సీసీఎస్ నుంచి వేణుగోపాల్ ఇక్కడకు వచ్చారు.

'నా భూమి తీసుకుని డబ్బులు ఇవ్వలేదు'

- న్యాయం చేయాలని బాధితుడి వేడుకోలు

మిర్యాలగూడ అర్బన్: తన భూమిని కొని పూర్తి డబ్బులు ఇవ్వకుండా మిర్యాలగూడ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ భర్త సాధినేని శ్రీనివాసరావు తనను ఇబ్బందులకు గురి చేస్తున్నాడని పట్టణానికి చెందిన మన్నెం కృష్ణారెడ్డి ఆరోపించాడు. బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. ఇందిరమ్మకాలనీలో గల సర్వే నంబర్ 2లో తమ అన్నదమ్ముల పేరుపై ఉన్న 5గుంటల భూమిని రూ.15లక్షలకు 2022 జనవరిలో సాధినేని శ్రీనివాసరావుకు విక్రయించామని పేర్కొన్నాడు. శ్రీనివాసరావు ముందుగా రూ.2లక్షలు అడ్వాన్స్‌గా ఇచ్చాడని, నెల తర్వాత మరో రూ.3లక్షలు ఇచ్చాడని తెలిపాడు. మిగిలిన రూ.10 లక్షలు ఇవ్వకుండా గత సంవత్సర కాలయాపన చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి న్యాయం చేయాలని కోరాడు.

సేవ చేయడంలోనే సంతృప్తి

పెద్దవూర: సంపాదించిన దానిలో నిరుపేదలతో పాటు తన ప్రాంతానికి సేవ చేయడంలోనే ఆత్మసంతృప్తి లభిస్తుందని కేసీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ముసలమ్మచెట్టు స్టేజీ వద్ద నూతనంగా నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్‌లో కేసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాలతో కూడిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు అరుణ్‌ప్రసాద్, మురళీధర్‌రెడ్డి, ఫైజల్ అలీ, మధు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా ప్రభుత్వ బడులు

మిర్యాలగూడ అర్బన్: ప్రభుత్వ బడుల పరిస్థితి అధ్వానంగా మారిందని ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ కార్యదర్శి జగన్‌నాయక్ అన్నారు. బుధవారం పట్టణంలోని వెంకటాద్రిపాలెం యూపీఎస్ పాఠశాలను ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఈ పాఠశాలకు నూతన భవనం, ప్రహరీ, వంటగది నిర్మాణానికి ప్రభుత్వం రూ.66లక్షలు విడుదల చేసినా పనులు ప్రారంభం కాలేదని అన్నారు. కార్యక్రమంలో వంశీ, సంపత్, క్రాంతి, కావ్య, హేమ తదితరులున్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

త్రిపురారం: మండలంలోని లోక్యాతండాకు చెందిన తేజావత్ హరినాయక్ బుధవారం గుండెపోటుతో మృతిచెందాడు. గ్రామస్తుల సమాచారం మేరకు నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి తండాకు వెళ్లి హరినాయక్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట స్థానిక సర్పంచ్ హనుమంత్‌నాయక్, సైదులు, అప్పలమ్మగూడెం సర్పంచ్ సుశీల్‌నాయక్ ఉన్నారు.